క్లుప్తంగా

విరాళం అందజేత



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో రజకుల కులదైవమైన మడేలయ్య ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ రజక సంఘం సభ్యులకు రూ.1.5లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు రజక సంఘం నాయకులు అరూరి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మునికుంట్ల సూరయ్య, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు..



రాయపర్తి : మండలంలోని సన్నూరుతో పాటు ఇతర గ్రామాలకు చెందిన బాధితులకు బుధవారం సీఎం సహాయ నిధి చెక్కులను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సింహానాయక్, ఆకుల సురేందర్ రావు, పూస మధు, సర్పంచ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని కొనాయమాకులకు చెందిన బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ తన పుట్టిన రోజుతో పాటు తన కూతురు జాహ్నవి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పేదలకు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. మండల చైర్మన్ కోట ప్రమోద్, గ్రామస్తులు కర్ణకంటి రాంమూర్తి, సల్ల రాజు, వినయ్, అఖిల్, చింత జోసఫ్, బండా ప్రశాంత్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ



చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన ఉప్పునూతుల వేణు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సర్పంచ్ వెల్దె సుజాత సారంగం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి పరామర్శించారు. ఎంపీటీసీ గుండాల మహేందర్, బాణాపురం రాజేందర్, తిరుమలేష్, బాబురావు, నర్సిరెడ్డి ఉన్నారు.

పండ్లు..

చెన్నారావుపేట : సినీ హీరో, సూపర్‌స్టార్ కృష్ణ జయంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ వీరాభిమాని గొడిశాల స్వామి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

పరామర్శ

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి శ్రీదేవి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. కాగా బుధవారం శ్రీదేవిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన నామోజు కేదారిచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కేదారితో కలిసి చదువుకున్న(1987–88) పదోతరగతి మిత్రులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25,000 ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఖానాపురం : రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిరుపేద రెడ్డి కులస్తులను ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పగడాల రాంనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.కాగా రెడ్డి కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు(గురువారం)మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఆత్మీయ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అన్నదాతకు ఖాకీల బాసట..



రైతులతో మాట్లాడుతున్న ఏసీపీ సంపత్‌రావు(ఫైల్)

నర్సంపేట : కంటికి రెప్పలా కాపాడుకున్న పంటపై ప్రకృతి కన్నెర్ర చేయగా.. అమ్ముకునేందుకు పడుతున్న కష్టాలను తీర్చడంలో పోలీసుల పాత్ర కీలకంగా మారింది. నాణ్యత లోపంతో కొనుగోలుదారులు తరుగు సాకును చూపుతూ ఇబ్బందులు పెడుతుండగా ఎగుమతి, దిగుమతి విషయంలో కూడా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు నర్సంపేట పోలీసుల పాత్ర కీలకంగా మారింది.

కొనుగోళ్లకు అష్టకష్టాలు..

ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలోని రైతుల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక పక్క కోతలకు సిద్ధమైన పంట, మరో పక్క కళ్లాల్లో ఆరబోసిన పంట అన్నదాతలకు ఆశనిపాతంగా మిగిలిపోయాయి. తీరా.. పంటను అమ్ముకోవడానికి రైతులు నరకయాతన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. చివరి గింజవరకూ కొంటామన్న ప్రభుత్వ హామీకి ఆటంకంగా తయారయ్యాయి. అదే కారణంతో మిల్లర్లు ధాన్యం కొనుగోళ్లలో విముఖత ప్రదర్శిస్తున్నారు. పరిపక్వం చెందని ధాన్యంగా పేర్కొంటూ వడ్లను కొనడంలో నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు ఆందోళన బాట పడుతున్నారు. ఈ విషయంలో ఇటీవల అన్నదాతలు నర్సంపేటలో నిరసనకు దిగారు.

పోలీసులకు సవాల్‌గా మారిన సమస్య..

పండిన పంటనంతా కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటన, ఇటు పరిపక్వతకు రాని ధాన్యమంటూ మిల్లర్లు నిరాసక్తతతో వెరసి నర్సంపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ల సమస్యలకు దారితీస్తుంది. వడ్ల కొనగోళ్లు మిల్లర్లు కుంటి సాకులతో దగా చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, మిల్లర్లు తడిసిన, పూర్తిగా పండని పంట పేరుతో కొనుగోళ్లకు ముందుకు రాకపోవడంతో వివాదాలకు దారితీస్తుంది. ఈ వివాదం కాస్తా పోలీసులకు చేరడంతో ఇరు వర్గాలను సముదాయించడం పోలీసు శాఖకు తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. నర్సంపేటలో నెలకొన్న పరిస్థితులను కొలిక్కి తీసుకురావడానికి ఏకంగా నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు రంగంలోకి దిగారు. అటు అన్నదాతలు, ఇటు మిల్లర్లతో ప్రత్యేకంగా చర్చించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా ఏసీపీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం పట్ల అన్నదాతలు అభినందనలు తెలుపుతున్నారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నెక్కొండ : చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని స్థానిక రైతులు, తహసీల్దార్ డీఎస్.వెంకన్నకు బుధవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని చంద్రుగొండ, గేటుపల్లి, మూడుతండాకు చెందిన గిరిజనులు మాట్లాడుతూ.. గ్రామ రెవెన్యూ శివారు సర్వే నంబరు 675, 675/2, 707లోని ప్రభుత్వ భూమిలో కొన్నేళ్లుగా సుమారు 20గిరిజన కుటుంబాలు సాగు చేసుకుంటూ ఆధారపడి ఉన్నారని తెలిపారు. కాగా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా చెరువు శిఖం భూములను అక్రమించుకొని కబ్జాకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. కబ్జా చేసిన భూముల్లో పొక్లెయినర్లతో తవ్వి ట్రాక్టర్లతో రేగడి మట్టి, మొరం పోస్తుండడంతో తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. అలాగే చల్లా గోదాముల యాజమాన్యానికి సంబంధించిన భూముల హద్దు రాళ్లను తొలగించి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూములతో పాటు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్న వారిపై విచారణ జరిపి బాధిత రైతులను ఆదుకోవాలని వారు కోరారు. తహసీల్దార్ స్పందించి తక్షణమే విచారణ చేపడుతామన్నారు. చెరువు శిఖం, ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడినట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై కబ్జాకు పాల్పడినట్లు అభియోగం వచ్చిన వారిని వివరణ కోరగా ఎలాంటి న్యాయ విచారణకైన సిద్ధమని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో నిజనిజాలు వెలుగులోకి వస్తాయని తమ భూములకు హద్దులను చూపాలని గతంలో రెవెన్యూ అధికారులను కోరామన్నారు. తాము సైతం విచారణకు సహకరిస్తామని చెప్పుకొచ్చారు.

‘రైతుల ఇబ్బందులు తీర్చండి’

సంగెం : ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం, మొక్కజొన్నలు అమ్ముకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని పరకాల బీజేపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కాపులకనిపర్తి, గవిచర్ల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, నాయకులు మొలుగూరి శ్రీనివాస్, శేషాద్రి, సమ్మిరెడ్డి, వెంకన్న, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ముకుందం పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

సంగెం : సకాలంలో ధాన్యం కాంటాలు వేసి మిల్లులకు తరలించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకుపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత కిసాన్ సమాఖ్య జిల్లా కార్యదర్శి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మిల్లర్లతో సెంటర్ నిర్వాహకులు కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు లేవని నిబంధనలు పాటించడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాంటాలు వేసి ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు గోనే రాంచందర్, రౌతు శ్రీనివాస్, ఐలయ్య, సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.

పౌరహక్కులకు భంగం కల్గించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డీటీ రాజ్‌కుమార్

నెక్కొండ : పౌరహక్కులకు భంగం కల్గించొద్దని నాయబ్ తహసీల్దార్ కన్నె రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని బంజరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఉందని, వారి హక్కులను కాలరాస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని ఆయన హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ హంస నరేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, ఈదునూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తడుగుల జనార్దన్, నాయకులు మంద సాంబయ్య, గాలి బాబు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

18న ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

ఖానాపురం : యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో యువకులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కో–ఆర్డినేటర్ మోడెం ఎల్లగౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గ కేంద్రాల్లో జూన్ 18న నిర్వహిస్తున్నట్లు, పోటీలో పాల్గొనే వారు 76618 99899 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. ఉదయం 10నుంచి సాయంత్రం 6గంటల వరకు పోటీ ఉంటుందని, 60 ప్రశ్నలకు సమాధానాలు రాయాలని తెలిపారు. 18నుంచి 35ఏళ్ల వారు పాల్గొనాలని, ప్రథమ బహుమతి ల్యాప్‌టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్‌ఫోన్, తృతీయ బహుమతి ట్యాబ్, 40 కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవం



గీసుకొండ : సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులతో అనేక రకాల కేన్సర్లు, ఇతర ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అందువల్ల వాటికి దూరంగా ఉండాలని 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్, బస్తీ దవాఖానా డాక్టర్ రమ అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గొర్రెకుంటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడారు. లవ్‌రాజు, బాబు, నర్సయ్య, ఉజ్వల్, నవీన్, కుషీల్‌గౌడ్, కుమార్, చిన్న జమాల్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఐనవోలు : పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఈమేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ బొనగొని రాజేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్లు 58, 59 ప్రకారం గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. వెంకటాపూర్ గ్రామం సర్వాపురంలోని సర్వేనంబర్ 324/సీ భూమి అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. నందనం గ్రామం జగ్గయ్య గూడెం 955 సర్వేనంబర్‌లోని భూమిని పేదలకు పంచాలని పేర్కొన్నారు. సాదాబైనామాలు దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టా ఇవ్వాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి ముద్దవగా అన్నదాతలకు భరోసా కల్పించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. మండలంలోని ప్రభుత్వ భూముల రక్షణ కోసం మండల కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు నారాయణరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు, శంకర్‌రెడ్డి, రాంకుమార్, కవిత, యాకయ్య, గోపాల్‌రావు, పోచమ్మ, సృజన, బాబు, యాదగిరి, సంపత్, వీరస్వామి, రాజశేఖర్, సుగుణ, భాగ్య, అమ్మాయి, లక్ష్మీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ శృతి

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట రైతువేదిక నుంచి శ్రీపగడాల వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు రూ.1.27కోట్లతో బీటీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ చిత్తడిమయంగా మారేవన్నారు. ప్రస్తుతం గ్రామాల్లోని ప్రతీ కాలనీల్లో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

మోదీ విజయాలను వివరించాలి

బీజేపీ పరకాల నియోజవర్గ ఇన్‌చార్జ్ విజయ్‌చందర్‌రెడ్డి



మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

గీసుకొండ : కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలన విజయాలు, ప్రవేశపెట్టిన పథకాల గురించి బూత్‌స్థాయిల వారిగా ప్రజలకు కార్యకర్తలు వివరించాలని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని శాయంపేటహవేలిలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఆధ్వర్యంలో జూన్ ఒకటి నుంచి నెలరోజుల పాటు నిర్వహించే మహాజన సంపర్క్ అభియాన్‌ను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మగడ్డ జాన్‌విక్రం, కొంగర రవికుమార్, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, కోశాధికారి పగడాల రాజ్‌కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కత్తి హేమలత, ఆరకట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవ పూజలు



నెక్కొండ: పూజలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు, తదితరులు



దుగ్గొండి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ : బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ పూజలో బుధవారం సర్పంచ్ దంపతులు సొంటిరెడ్డి యమునారెడ్డి–రంజిత్‌రెడ్డిలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ దేవతలకు జలాభిషేకాలు నిర్వహించేందు మహిళలు బారులు తీరారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పండితులు వ్యాసోజుల గోపికృష్ణ శర్మ, పురోహితులు బీవీఎస్.శాస్త్రి, శ్రావణ్‌శాస్త్రి, రంజినీ, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల, సుకినె రాజేశ్వర్‌రావు, ఎన్నారై శానబోయిన రాజుకుమార్, సర్పంచ్ విద్యాసాగర్, అర్చకులు, కుల సంఘాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



గీసుకొండ: మాట్లాడుతున్న ఎంపీడీఓ వీరేశం



చెన్నారావుపేట: మాట్లాడుతున్న ఎంపీపీ



ఖానాపురం: పాల్గొన్న ఎంపీపీ, అధికారులు



రాయపర్తి : మాట్లాడుతున్న ఎంపీపీ అనిమిరెడ్డి పక్కన అధికారులు, ప్రజాప్రతినిధులు

గీసుకొండ : దశాబ్ది ఉత్సవాలను సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎన్.వీరేశం అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఈనెల 2వ తేదీన రైతు వేదికలను సుందరంగా అలంకరించి ప్రత్యేక సమావేశాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించాలన్నారు. 8న చెరువుల వద్ద బతుకమ్మల ఆటపాటలు, సెర్ప్ సిబ్బంది ముగ్గులు వేసి తోరణాలు ఏర్పాటు చేయాలని, 22 రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, ఏఓ హరిప్రసాద్‌బాబు, ఏపీఎం సురేశ్‌కుమార్, ఏపీఓ చంద్రకాంత్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వహణపై అవగాహన

ఖానాపురం : దశాబ్ది ఉత్సవాలను ప్రతీ గ్రామంలో విజయవంతంగా నిర్వహించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు సూచించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉత్సవాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 2నుంచి 22వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ జూలూరి సుభాషిణి, ఎంపీడీఓ సుమలవాణి, ఎంపీఓ రవి, ఏఓ బోగ శ్రీనివాస్, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, సొసైటీ సీఈఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో దశాబ్ది ఉత్సవాలపై బుధవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంఈఓ సోముల రంగయ్య, ఏఓ గుమ్మడి వీరభద్రం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊరూరా ఉత్సవాలు నిర్వహించాలి

దుగ్గొండి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఊరూరా ఘనంగా నిర్వహించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్‌గౌడ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, ఏఓ దయాకర్, ఏపీఎం రాజుకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులకు ఉత్సవాల నిర్వహణపై బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజ్, ఏఓ సూర్యనారాయణ, ఏపీఓ అరుణ, ఇరిగేషన్ ఏఈ సురేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పర్వతగిరి/వర్ధన్నపేట / రాయపర్తి : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి జిల్లా ధర్మయ్య, వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జ్ సీనపెల్లి రాజు ఆధ్వర్యంలో బుధవారం మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గోలి సుధాకర్, లల్లా అనిల్, బొట్ల వెంకన్న, బొట్ల రమేష్, లింగాల యాకయ్య, చిన్నపెల్లి దర్గయ్య, ఎల్లయ్య, సింగారపు సారయ్య, భాస్కర్, గాడిపెల్లి చేరాలు, వీరయ్య, ముడిదం వీరయ్య, రంగు వెంకటేశ్వర్లు, సారయ్య, చంద్రయ్య, ఎల్లేష్, గణపతి, కొమురయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయపర్తి మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వశపాక కుమార్‌మాదిగ, జిల్లా నాయకుడు గోలి సుధాకర్‌మాదిగ, దినేష్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నడికూడ : ప్రతిపక్ష పార్టీ నాయకుల తప్పుడు మాటలు నమొద్దని, రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటోందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఐకేపీ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రైతులు, హమాలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈక్రమంలో రైతులంతా సమన్వయం పాటించాలని కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, సర్పంచ్‌లు ఊర రవీందర్‌రావు, తిప్పర్తి సాంబశివరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ఊర సతీష్‌రావు, సుధాటి వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.